మండ యు కవ

అమెరికా వెళ్తున్నాం'' అంది చంద్రకాంత.

''ఏమిటేమిటి? అమెరికాయే!'' పక్కింటి కమలమ్మతో పాటు ఎదురింటి సువర్ణాదేవి కూడా వచ్చింది.

# సన్మానం

**–రాగతి రమ**

''ఏమిటీ ఆమెరికా వెళ్తున్నారా వదినా ఎప్పుడు? ఏ ట్రెయిన్‌కి వెళ్తున్నారు?'' అడిగింది సువర్ణాదేవి.

అక్కడే అరుగు మీద వీక్లీ చదువుకుంటున్న సంధ్యారాణి ఫక్కున నవ్వింది.

''వేం అమెరికా నిజంగానే వెళ్తున్నాం. నువ్వేం హేళనగా నవ్వక్కర్లేదు తల్లీ!'' అంది చంద్రకాంత రుసరుసగా.

''అది కాదు అక్కా! సువర్ణాదేవి ఏ ట్రెయిన్‌కి అంటే నవ్వొచ్చింది''.

''ఏంటవెూ్మయ్ తల్లీ! అందులో ఏం తప్పు ఉందని.. పెద్ద చదువొచ్చిన దానివని విర్రవీగిపోకు'' అంది సువర్ణాదేవి.

''అది కాదు లెండి. అమెరికాకి ట్రెయిన్‌లు ఉండవు. విమానంలో వెళ్లాలి'' అంది సంధ్యారాణి.

''అదే అదే మేం విమానంలోనే వెళ్తున్నాం'' అంది చంద్రకాంత గొప్పగా.

''నువ్వుండు వదినా! అమెరికాకి రైళ్లుండవని మామూలుగా చెప్పొచ్చు కదా. ఇంతోటి దానికి నవ్వడం ఎందుకు?'' బుగ్గలు నొక్కుకుంది సువర్ణాదేవి.

''పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నవ్వు రాక ఛస్తారా!'' నవ్వింది సంధ్యారాణి.

''అదిగో మళ్లీ నవ్వుతున్నావు''.

''అబ్బబ్బ ఆపండి మీ గోల. మేం విమానంలో వెళ్తున్నామంటే ఎవరూ విని చావరేం?'' అంది చంద్రకాంత చిరాగ్గా.

''ఏమిటమ్మా తల్లీ నేం నీమాటలు విని చావాలా. ఆహా మంచి కోరికే''

''ఏమిటి పిన్నీ ప్రతిదానికీ డొంక తిరుగుడుగా ... టలు .

''పిన్నీని పిడకల ...మా. మాటలు చూస్తే కోటలు దాటిపోతాయి'' అంది కమలమ్మ.

''నోరు కాస్త సంభాళించుకో'' అంది చంద్ర కోపంగా.

''నువ్వు ముందు సంభాళించుకో'' అరిచింది కమలమ్మ.

అప్పటికే ఇరుగూ పొరుగూ అంతా చేరి వినోదంలా చూస్తున్నారు.

ఇంతలో కమలమ్మ మొగుడు జానకీనాథ్ చంద్రకాంత ఇంట్లోకి పరిగెత్తుకు వెళ్లాడు.

అక్కడ సోఫాలో చంద్రకాంత మొగుడు కళ్యాణరావు కూర్చొని ఉన్నాడు.

''కళ్యాణరావుగారూ! ఒక్కళ్లా ఏం చేస్తున్నారండీ బాబూ! బైట వాళ్లు కొట్టుకుంటుంటే''

''ఎవరు?'' అడిగాడు కళ్యాణరావు.

''మా ఆవిడ, మీ ఆవిడ''.

''ఓహో! అలాగా''

''ఏమిటండీ మీరు! మీ ఆవిడ్ని, తంతూవుంది మా ఆవిడ. మా ఆవిడ అసలే రాక్షసిముండ''.

''మా ఆవిడ అబల కాదు సబలే లెండి గౌరీనాథ్‌గారూ! నన్ను డిస్టర్బ్ చేయకండి'' అన్నాడు కళ్యాణరావు చిరాగ్గా.

''ఏమిటయ్యా రాసేది?''

''కనిపించడంలా! లేక తెలీనట్టు అడుగుతున్నారా? కవిత కాక ఇంకేం రాస్తాను''.

''అవునుగాని, మీకు అమెరికాలో సన్మానం అని విన్నాను. నిజమేనా?'' అని అడిగాడు జానకీనాథ్.

''అదిగో ఆ నిజం చెబితేనే కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు ఈ జనాలు. ఈ మనుష్యులకి హృదయాలు లేవండి'' అంది చంద్రకాంత భారంగా అప్పుడే వచ్చి.

''అవునమ్మాయ్. అందులో మా ఆవిడ ఫస్టు'' అన్నాడు జానకీనాథ్.

''అదేమిటి అంకుల్ అలా అంటున్నారు. పిన్నిని అంటే మీకేమీ కోపం రాదా?'' అడిగింది చంద్రకాంత.

'మా ఆవిడ కుళ్లుబోతుది. ఇంకొకరికి ఉంటే ఓర్వలేదు. 25 సంవత్సరాలు సంసారం చేసాను దాంతో ఆపాటి తెలీదా నాకు'' నవ్వాడు జానకీనాథ్.

జానకీనాథ్ వెళ్లిపోయిన తర్వాత ''మా ఆవిడ కుళ్లుబోతుదే కాని అందరి దగ్గరా జానకీనాథ్‌లా కించపరిచే రకాన్ని కాను. ఏమంటావ్?'' నవ్వుతూ అన్నాడు కళ్యాణరావు.

చంద్రకాంత - తెలివితేటలకు సంతోషించాం అనుకుంటూ నడిచింది లోపలకు.




ఆరోజు సాయంత్రం ఐదు గంటలకు ముందు గదిలో కళ్యాణరావు, చంద్రకాంత కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో వీధి గుమ్మం చప్పుడైంది.

''కమిన్'' అన్నాడు కళ్యాణరావు.

ఆనందవల్లి, ఆమె భర్త ఆనందరావు లోపలికొచ్చారు. ''రండి రండి'' అంది చంద్రకాంత.

''మీకు అమెరికాలో సన్మానం అని తెలిసింది'' అంది ఆనందవల్లి.

''అందుకే కొత్త కవిత మీ మీద రాసి తెచ్చాను'' అన్నాడు ఆనందరావు.

''ఆయన ఆఫీసుకు సెలవు పెట్టి మీ మీదే కవిత రాస్తూ కూర్చున్నారు పొద్దుటనుండి'' అంది ఆనందవల్లి.

ఆనందవల్లి, ఆనందరావు ఆ వీధిలో ఉండే దంపతులే. ఆనందరావు ఆనందవల్లి ప్రోత్సాహంతో కవితలు రాయడం మొదలు పెట్టాడు.

కొత్త కవితను కళ్యాణరావు దగ్గరకొచ్చి వినిపిస్తేగాని ఊరుకోడు.

''గురూగారూ! మీరు అమెరికా వెళ్లిపోతున్నారు. ఇక నా కవితలు వినే నాధుడెవరో'' అన్నాడు విచారంగా ఆనందరావు.

''అదేమిటోయ్. నెలరోజులకంతా ఇక్కడొచ్చి వాలమా'' అన్నాడు కళ్యాణరావు.

''అంటే?'' అంది చంద్రకాంత.

''అక్కడే కాపరం పెట్టేస్తామేమోనని భయపడి పోతున్నాడు శిష్యుడు'' నవ్వాడు కళ్యాణరావు.

ఆనందరావు నవ్వలేదు. ''అదికాదు గురూగారూ! ఈ రోజుల్లో మనుష్యుల్నే కాదు రైళ్లని, విమానాల్ని, కార్లని - నమ్మకూడదు''.

''ఏమిటయ్యా నీ ఉద్దేశం'' అడిగింది చంద్రకాంత చిరాగ్గా.

''మరేం లేదండి. మధ్యలో ఏ యాక్సిడెంటు జరుగునో ఎవరికెరుక. అదీకాక ఎక్కడ అమెరికా... ఎక్కడ ఇండియా''

''నిజమేనంటారా?'' భయంగా అడిగింది చంద్రకాంత.

''అవునండీ! ఇక నాకు దిగులు పట్టుకుంది. నా కవితలు వినే నాథుడెవరా అని పిచ్చివాడినై పోతున్నాను''.

''ఇదిగో ఈ విషయం మీదే చాలా అద్భుతంగా కవిత రాసేరు'' అంది నవ్వుతూ ఆనందవల్లి.

నేను రాసే కవితలు
వినే నాథుడొకడే
వాడు వెళ్లిపోతున్నాడు
మరి రాడని నాకు తెలుసు
సుదూర తీరాలకు పోతున్నాడు
రాడు, రాడు
మరి నా గతి ఏమిటని ప్రశ్నిస్తున్నాను.

కవిత చదివి ఆగాడు ఆనందరావు.

''ఏమిటి నీ ఉద్దేశం మేం అమెరికా వెళ్లడం నీకిష్టం లేదా?'' అంది చంద్రకాంత.

''అమ్మమ్మమ్మా... నా ఉద్దేశం అది కాదు''

''నీ పద్ధతేం నచ్చలేదు. నీ కవిత కూడా చాలా చప్పగా ఉంది'' అన్నాడు కళ్యాణరావు.

చంద్రకాంత విసురుగా లోనికి వెళ్లిపోయింది.

''నీకే అమెరికా ఛాన్సు వచ్చిందనుకో వదులుకుంటావా?'' అడిగాడు కళ్యాణరావు.

''ఛస్తే వదులుకోను'' అన్నాడు ఆనందరావు.

## ఆ సంగతి

''ఒరేయ్ కిట్టిగా ఆగరా ఆగు. నాకు పిచ్చి పట్టిందని చెప్పావా?''

''నేను చెప్పలేదు. ఆ సంగతి వాళ్లకి ముందే తెలుసు''

-సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోస్కల్)

## తెలుసు

''మా ఆయన ఉత్త వెధవ''

''నాకు తెల్సు సంగతి''

''నీకెలా తెల్సు?''

''వెధవ తప్ప నిన్నెవరు చేసుకుంటారు?''

-కలపర్తి సత్యం (ఏలూరు)

''నేనూ అంతే!'' అన్నాడు కళ్యాణరావు.

''గురూగారూ! మరోసారి ఆలోచించండి'' ఆనందరావు అన్నాడు.

''ఏమిటయ్యా ఆలోచించేది? వెళ్లు వెళ్లు'' అన్నాడు కళ్యాణరావు.

''అబ్బ మీ కసలు మాట్లాడటం రాదండి పదండి'' అంది చిరాగ్గా ఆనందవల్లి.

వాళ్లిద్దరూ వెళ్లిపోగానే లోపలి నుండి ఏడుపు మొఖంతో వచ్చింది చంద్రకాంత.



## స్వయంకృతం?

నగ్మా తెలుగులో ఓ మెరుపు మెరిసి మాయమవ్వటానికి ఇండస్ట్రీలో వినిపిస్తోన్న కారణాలు ఇవి.

★ రెమ్యునరేషన్ విపరీతంగా పెంచడం.

★ తెలుగు హీరోయిన్ల మీద, బాలీవుడ్ పత్రికల్లో బురదజల్లే ఇంటర్వ్యూలు ఇవ్వడం.

★ ఓ పెద్ద హీరోతో (!?) గొడవ పడటం.

★ చాలా రెక్లెస్‌గా ప్రవర్తించడం.

టోటల్‌గా స్వయంకృతాపరాధం అంటున్నారు. మరి నగ్మా ఏమంటుందో?

-విజయార్కె

''మీ ఇష్టం. ... వచ్చినా రాను''

కళ్యాణరావు భార్య మొఖంలోకి సూటిగా చూ... అన్నాడు. ''చాలామంది మనుష్యులు తమ మట్టుకే ఆలోచించు కుంటారు. మంచి అవకాశం తమకొస్తే విడిచి పెట్టరు. అదే ఇతరులకొస్తే భయపెట్టేస్తారు. పిరికి వెధవని చేయాలని చూస్తారు. అటువంటి వాడు ఈ ఆనందరావు''.

''ఏమో బాబూ. ఇద్దరం వెళ్లకపోతేనే మంచిది'' అంది చంద్రకాంత.

''బంగారు అవకాశాన్ని పోగొట్టుకుంటావా'' అన్నాడు కోపంగా కళ్యాణరావు.

''బతికుంటే బలుసాకు తినొచ్చుకదండీ'' అంది చంద్రకాంత తాపీగా.

ఇంతలో ''నమస్కారం కవిగారూ'' అని వినిపించింది.

ఇద్దరూ వీధి గుమ్మంవేపు చూసారు.

తెల్లగా, సన్నగా, పొట్టిగా నవ్వుతూ నిలబడి ఉన్నాడో యువకుడు.

''మీకు సన్మానం చేయాలని అనుకుంటున్నాం'' దగ్గరగా వచ్చి చెప్పాడా యువకుడు.

''ఎక్కడ చేయాలని అనుకుంటున్నారు?'' అడిగింది చంద్రకాంత.

''మన ఊర్లోనే, ఇక్కడే.''


''కూర్చోండి'' అన్నాడు కళ్యాణరావు.


''నా పేరు దయా. మేం ఐదుగురు యువకులం. 'గోదారి' అనే సాహిత్య సంస్థను స్థాపించాం. కళాసేవ చేయడం మాకెంతో ఇష్టం''

''అలాగా''

''మా సంస్థ నిర్వహించే మొదటి సన్మానం మీదే. అమెరికాలో కన్నా మొదట మా సంస్థ మనవూర్లో చేస్తే ఎంత గొప్ప. అదీ గాక రేపే మీ సన్మానం.''

''అదేమిటి అంత తొందరగానా?'' అడిగాడు కళ్యాణరావు ఆశ్చర్యపోతూ.



...మ్మిన రూపంలో పదివేల రూపాయలు సమర్పించాలని మా ఆశ''

''వెరీగుడ్'' అన్నాడు కళ్యాణరావు సంతోషంగా.

''మీరు కూడా రెండు వందలు ఇస్తే సంతోషిస్తాం'' అన్నాడు దయా.

''ఇది మా సన్మానం కదండీ! మేం ఇవ్వడమేమిటి?'' అంది చంద్రకాంత.

''ఫర్వాలేదు. మూడు వందలు ఉంచండి'' అంటూ దయా చేతిలో పెట్టాడు కళ్యాణరావు.

''రేపు సరిగ్గా ఐదు గంటలకి కళాభారతికి వచ్చేయండి. కారు పంపిస్తాం. వస్తా'' అని చెప్పి నమస్కారం చేసి వెళ్లిపోయాడు దయా.

''మంచి, చురుకైన పిల్లాడు'' అన్నాడు కళ్యాణరావు.

''ఆ, మంచి తెలివిగా మన దగ్గర కూడా చందా ముక్కు పిండి వసూలు చేసాడు'' అంది చంద్రకాంత.

''మూడు వందలిచ్చానని బాధపడకు. తిరిగి మనకు పది వేల రూపంలో వస్తుందిలే'' అన్నాడు కళ్యాణరావు నవ్వుతూ.

మర్నాడు తెల్లవారుతూనే ఆ కాలనీలో వాళ్లు వరసగా వచ్చి కళ్యాణరావుకి అభినందనలు తెలుపుతున్నారు. ''మీకు ఈరోజు కళాభారతిలో సన్మానమటగా'' అంటూ.

''చూసావా! ఇక్కడే ఇంత గొప్పగా ఉంటే, ఇక అమెరికాలో సన్మానం జరిగితే ఇంకెంత గొప్పగా ఉంటుందో ఊహించుకో'' అన్నాడు కళ్యాణరావు భార్యతో.

''ఎంత గొప్పగా ఉన్నా అమెరికా వెళ్లేది లేదు'' అంది చంద్రకాంత.

''ఇదెక్కడి గొడవ వచ్చి పడిందే నాకు'' అన్నాడు కళ్యాణరావు విచారంగా.

సాయంత్రం మూడు గంటలైంది. ఆ కాలనీ ...పాయలు వ... పనికే కదా వదిలాయి. అదీ మన కాలనీ వాడికే కదా దక్కుతున్నాయి. అదీకాక కాలనీలో కవి ఒకడున్నాడంటే - వాడికి సన్మానం అంటే - మరి కాలనీకే గొప్ప కదా... అనుకుంటున్నారు కాలనీ వాళ్లు. ఎందుకోగాని అప్పుడందరూ ద్వేషాలన్నీ మర్చిపోయారు. మధ్యాహ్నం మగవాళ్లందరూ ఆఫీసుకు సెలవు పెట్టి వచ్చేసారు. రాత్రి సన్మానం నుండి తిరిగి వచ్చేటప్పటికి ఏవేళ అవుతుందో ఏమో అనుకుంటూ ఆడవాళ్లు చకచకా రాత్రి వంట ప్రయత్నాలు ప్రారంభించారు.

మెరిసిపోయే పట్టుచీర కట్టుకుని మెరిసిపోయే నక్షత్రంలా తయారైంది చంద్రకాంత. కళ్యాణరావు అందంగా తయారయ్యాడు.

రాత్రి సన్మానం తర్వాత హోటల్లో భోజనం అని నిర్ధారణ చేసుకున్నారు.

కాఫీ, టిఫిన్ నాలుగ్గంటకల్లా ముగించి తయారై ముందు గదిలో కూర్చున్నారు కళ్యాణరావు, చంద్రకాంత.

''నాలుగున్నర అయింది. ఇంకా కారు రాలేదండీ'' అంది చంద్రకాంత.

''ఆగు. అంత తొందరైతే ఎలా?'' అన్నాడు కళ్యాణరావు.

''ఐదు గంటలైంది. కారేమిటండీ పంపలేదు''

''అయిదున్నరయింది. ఇదేమిటండి ఇంకా పంపలేదు కారు. మర్చిపోలేదు కదా'' అంది చంద్రకాంత.

''నాకు సన్మానం పెట్టుకొని నన్నెలా మర్చిపోతారూ'' అన్నాడు కళ్యాణరావు.

కాలనీ వాసులు ఒక్కొక్కరే వెళ్తున్నారు. మీకేం అమ్మా కారు వచ్చిందంటే ఐదు నిముషాల్లో తుర్రుమంటారు, మేం బస్సులు ఎక్కాలి. సీట్లు చూసుకోవాలి. వెళ్తున్నా అని చెప్పి వెళ్తున్నారు..

పావుతక్కువ ఆరు. ''ఇదేమిటండీ'' అంది చంద్రకాంత.

''పద ఆటోలో వెళ్దాం'' అన్నాడు కళ్యాణరావు.

కళ్యాణరావు, చంద్రకాంత కళాభారతికి చేరుకునే టప్పటికి కాలనీ వాసులంతా వెనక్కి తిరుగుతున్నారు. జానకీనాథ్ కళ్యాణరావుని చూడగానే చెప్పాడు.- ''ఆ వెధవ ఎవడో మనల్ని మోసం చేసాడు. చందా సొమ్ము మింగడానికేమో, సన్మానం లేదు, గిన్మానం లేదు. ఇక్కడ వాళ్లకు అసలు అటువంటిదేమీ తెలీదంట. ఈరోజు ఏదో డాన్సు ప్రోగ్రాం ఉందట. మోసపోయాం గురూగారూ'' అన్నాడు.

ఇంటికి రాగానే కోపంగా అంది చంద్రకాంత. ''అమ్మలక్కలు, అయ్యలు సన్మానం - సన్మానం అంటూ వికవికలు పకపకలు... ఇది నేను సహించలేనండి. మనం అమెరికా వెళ్లాలి. అంతే'' అంది.

కళ్యాణరావు కళ్లు మెరిసాయి.

''పోనీలే మోసం జరిగితే జరిగింది. కాని వెళ్లడానికి ఒప్పుకున్నావు. ఈ జనంవల్ల అదే చాలు'' అన్నాడు.

అప్పటికి చంద్రకాంత కోపం తగ్గింది.

★



## స్టేట్‌మెంట్

''కోట శ్రీనివాసరావు నాకు మంచి స్నేహితుడు. తనింటికి (కోట) వెళ్తే భోజనం చేసేదాక వెళ్లనిచ్చే వాడు కాదు. తనే అన్నం కలిపి ముద్దలుగా పెట్టేవాడు. అలాంటి కోటకు నాకు మధ్య ప్రొఫెషనల్ గొడవలేమీ లేవు. ఆయన మనసు చాలా మంచిది. కాకపోతే 'నోరే' (మనసు మాత్రం కాదు) చెడ్డది. అందుకే ఇలాంటి రూమర్స్ వస్తుంటాయి'' -తనికెళ్ల భరణి.

-విజయార్కె.

